RNI NO.TELTEL/2023/90455

TV 4 తెలుగు
రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

మన ప్రజాప్రతినిధి దినపత్రిక


ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 110 బుధవారం ఫిబ్రవరి 12 2025, పేజీలు - 4 వేల:2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# చిల్లేపల్లి టోల్గేట్

# రింయల్ దందా....?

-చిల్లేపల్లిటోల్గేట్ యజమానులు ఇష్ట అనుసారంగా డబ్బులు వసూలు -తోచినంత దోచుకోవడం లెక్క పత్రం లేకుండా వ్యవహరించడం -ఎమ్మార్వో కి ఆర్డిఓ కి పలు సంఘాలు,ప్రజలు చెప్పిన లెక్క లేకుండా వ్యవహరించడం -నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులు,-అక్రమంగా వసూలు చేస్తున్న చిల్లేపల్లిటోల్గేట్ యజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలి -నల్గొండ సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కంచుకోట మంత్రులు పేరుకు మాత్రమే టోల్గేట్ యజమాన్యం పై స్పందించకపోవడం విడ్డూరంగా ఉంది -ముక్కు మీద వేలు వేసుకుంటున్న ప్రజలు -వామ్మో చిల్లేపల్లిటోల్గేట్ అంటేనే భయపడుతున్న ప్రజలు -ఇక్కడ జరిగేదేంటి వాహనాలపై వాళ్లకు నచ్చిన రేటు విధించడం జరుగుతుంది -పలు సంఘాల నాయకులు ధర్నాలు రాస్తారోకలు చేసిన టోల్గేట్ యజమాన్యం స్పందించక పోవడం కారణం -రాజకీయ అండదండలు, అధికారుల అండదండలతో వ్యవహరిస్తున్నారు అని ప్రజలలో గుసగుసలు -లోకల్ వ్యక్తులను కూడా చూడకుండా టోల్గేట్ అమౌంట్ కట్టాలని డిమాండ్ చేసి ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేయడంపై ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు-పాత పద్ధతేనే అవలంబించాలని ప్రజలనాడి ఉమ్మడి నల్లగొండ సూర్యపేట జిల్లాల మంత్రులు తక్షణమే చర్యలు తీసుకోవాలి లేనిపక్షంలో పెద్ద సంఖ్యలో ధర్నాకు సిద్ధం -అవసరాల నిమిత్తము కోసం మిర్యాలగూడెంకు ప్రజలు వెళుతుంటారు కానీ ఇక్కడ లోకల్ నాన్ లోకల్ ఉండదు రుసుము చెల్లించాల్సిందే -వసూలు చేయడం విడ్డూరంగా చిల్లెపల్లి టోల్గేట్ -అక్రమంగా వసూలు పై ఆరోపణలు పెద్ద మొత్తంలో వినిపిస్తున్నాయి -నిబంధనలు తుంగలోకి తొక్క ఏం సక్కగా వసూలు చేయడం




మనప్రజాప్రతిప్రతినిధి//చిల్లేపల్లి టోల్గేట్: నేరేడు చర్ల మండలం చిల్లేపల్లిటోల్గేట్ గత కొన్ని రోజుల క్రితం రాత్రి రాత్రి ప్రారంభం నిబంధనలకు విరుద్ధంగా అరకొర వసతులతో చిల్లేపల్లిటోల్గేట్ ప్రారంభం నిబంధనలు పాటించని చిల్లేపల్లి టోల్గేట్ అధికారులు , నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా వ్యవహరించడం అర్ధరాత్రి టోల్గేట్ ప్రారంభం సరైన వసతులు లేకుండా పాత నిబంధనలు పాటించకుండా గతంలో టోల్గేట్ వారు 20 కిలోమీటర్లు పరిధిలో వాహనాలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం నేడు అదే నిబంధనలు పాటించాలి, కానీ వాళ్ళు ఎవరి అండదండలతో జడ్చర్ల నుండి ఖమ్మం కి నూతనంగా ఏర్పాటు చేస్తున్న నేషనల్ అవే మీదుగా టోల్గేట్ యజమానులు వసూలు రాజగా వ్యవహరించడం ప్రజలు అధికారుల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని టోల్గేట్ యజమాన్యం పై తక్షణమే ఇటు అధికారులు మంత్రులు వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి ఏ వాహనానికి ఎంత రుసుము తీసుకోవాలి అనే నిబంధనలు కూడా పాటించకుండా దోచుకున్నంత దోచుకోవడం పై ప్రజలలో పెద్ద ఎత్తున గుసగుసలు నెక్స్ట్ ఎపిసోడ్ లో మన ప్రజా ప్రతినిధి టీవీ ఛానల్ మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సాక్షాలతో మీ ముందుకు వస్తుంది ఇప్పటికైనా అధికారులు మంత్రులు తక్షణమే చర్యలు తీసుకొని వారిపై కఠినమైన శిక్ష వేయాలని ప్రజలు వేడుకుంటున్నారు ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేయడంపై ఇలాగే వ్యవహరిస్తే పెద్ద సంఖ్యలో పలు సంఘాలు, వివిధ పార్టీ నాయకులతో ప్రజలతో ధర్నాలు రాస్తారోకలు చేస్తాం తాటాకు చప్పుడు కు భయపడేది లేదు అరకుర వసతులతో చిల్లెపల్లి టోల్గేట్ ప్రారంభం..... పరిసర ప్రాంత ప్రయాణార్థం సౌకర్యం కల్పించాలని ప్రజల డిమాండ్ నిబంధనలు తుంగలో తొక్కి... ఏం సక్కగా వసూల్ చేయడం – నిజ నిజాలతో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక రేపు మీ ముందుకు వస్తుంది నెక్స్ట్ ఎపిసోడ్ లో



# భారీ అగ్నిప్రమాదం

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ చర్లపల్లి: మేడ్చల్ జిల్లా చర్లపల్లి పారిశ్రామిక వాడ ఫేస్ వన్ లో సర్వోదయ కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం ఎగిసి పడుతున్న మంటలు ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది అదుపులోకి రాని మంటలు.



మన ప్రజాప్రతినిధి దినపత్రిక

బుధవారం,ఫిబ్రవరి 12 2025



# సిద్దిపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నిఘా నిద్ర పోతుంటే ధగా దండుకుంటుంది...?

**-సిద్దిపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రోజురోజుకూ అవినీతి రాజ్యమేలుతోంది....?**

**- డాక్యుమెంట్ నంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాల్సిన అటెండర్లు పెన్సిల్‌తో కోడ్ వేసిపంపుతారు ఇక్కడ ...? సిద్దిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బ్రోకర్లు చెప్తేనే పనిచేస్తరాని జిల్లాలో గుసగుసలు రిజిస్ట్రేషన్ కి వొచ్చినవారి బహిరంగంగానే ఆరోపిస్తున్నారు...? లిఇంత తంతు జరుగుతున్నా జిల్లాలో జాడ లేని ఏసీబీ...?**

**- కార్యాలయానికి ప్రజలు నేరుగా వెళ్తే ఏ పనీ జరుగదు.. ఏ చిన్న పనైనా బ్రోకర్లను కలవాల్సిందే..**






స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం ఫిబ్రవరి 12 (మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ) :సిద్దిపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నిఘా నిద్ర పోతుంటే ధగా దండుకుంటుంది. సిద్దిపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రోజురోజుకూ అవినీతి రాజ్యమేలుతోంది.డాక్యుమెంట్ నంబర్లను రిజిస్టార్‌లో నమోదు చేయాల్సిన అటెండర్లు పెన్సిల్‌తో కోడ్ వేసిపంపుతారు ఇక్కడ . సిద్దిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బ్రోకర్లు చెప్తేనే పనిచేస్తరాని జిల్లాలో గుసగుసలు రిజిస్ట్రేషన్ కి వొచ్చినవారి బహిరంగంగానే ఆరోపిస్తున్నారు...? లిఇంతతంతు జరుగుతున్నా జిల్లాలో జాడ లేని ఏసీబీ.కార్యాలయానికి ప్రజలు నేరుగా వెళ్తే ఏ పనీ జరుగదు.. ఏ చిన్న పనైనా బ్రోకర్లను కలవాల్సిందే.. అయితే స్లాట్ బుక్కింగ్ చేసుకున్న వారు రిజిస్ట్రేషన్ చేసుకుంటే ప్రతి డాక్యుమెంట్‌కు రూ.5000 లకు తగ్గకుండా వసూళ్లు చేస్తున్నారు. అదే నాన్ స్లాటింగ్ అయితే రూ.15000 వేల వరకు వసూళ్లు చేస్తున్నార నే విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో ఎక్కడ లేని విధంగా రిజిస్ట్రేషన్లు కొనసాగుతుండటంతో సబ్ రిజిస్ట్రార్‌లు ఇక్కడ పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నారు బహిరంగ ఆరోపణలు...ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని అన్ని పత్రాలతో ప్రజలు వస్తున్నప్పటికీ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది మాత్రం బ్రోకర్లు సూచించిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారు. నేరుగా వచ్చిన వారిని గంటల తరబడి కూర్చోబెట్టడంతో చివరకు వారు సైతం బ్రోకర్లను ఆశ్రయించాల్సి వస్తున్నది డాక్యుమెంట్ నంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాల్సిన అటెండర్లు పెన్సిల్‌తో సంబంధిత డాక్యుమెంట్ రైటర్ పేరు, ఎన్ని డాక్యుమెంట్లు నమోదయ్యాయో రాసుకుంటున్నారు. కార్యాలయం వేళలు ముగిసిన తర్వాత అధికారులు, సిబ్బంది వాటాలు తీసుకొని వెళ్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్ల దందాకు అడ్డుకట్ట వేయకుంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుంది. ప్రజలే భూమి, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ల కోసం నేరుగా కార్యాలయానికి వచ్చేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది...



## హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసిన మాజీ వార్డ్ మెంబర్లు

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్: విశ్వనాథ్‌పల్లి గ్రామంలోమంగళవారం రోజు తాజా మాజీ వార్డు మెంబర్లు కోడెల రవి, గొడుగు రాజు, సత్తయ్య,పేర్ల మహేష్, గొడుగు బాలరాజు, అర్జున పట్ల కనకయ్యల ఆధ్వర్యంలో అదితి హాస్పటల్ ప్రజ్ఞాపూర్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసారు. ఈ శిబిరం లో 103 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి తగు మందులు ఉచితముగా అందించారు. చికిత్స లో భాగంగా అవసరం ఉన్న వారిని మరసటి రోజు ఉచిత బస్ ఏర్పాటు చేసి హాస్పిటల్ కు తీసుకెళ్లి వైద్యం అందిస్తామని, అలాగే మా హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ సేవలు, హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా కూడా సేవలు పొందే వెసులుబాటు వుంది అన్నారు ఆరోగ్య సిబ్బంది. ఈ వైద్య శిబిరం లో డాక్టర్ నగేష్ గౌడ్ (ఎండీ) , డాక్టర్ రాజు, మార్కెటింగ్ మేనేజర్ కళ్యాణ్ .సాయి తేజ. తదితరులు పాల్గొన్నారు.



## పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ యాత్రికులను ఆకర్షించేలా పాలేరు లేక్ పార్క్ వద్ద పనులు చేపట్టాలి పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లా అభివృద్ధికి చర్యలు పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చరిత్ర ప్రతిబింబించేలా అభివృద్ధి చేయాలని, ఆ దిశగా అధికారులు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించారు.నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు పార్క్, ఖమ్మం ఖిల్లా వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ చారిత్రాత్మక ప్రాంతాల వద్ద సిమెంట్ కట్టడాలను తగ్గించాలని, అక్కడ చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో మన చరిత్ర ప్రతిబింబించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చారిత్రక ప్రాంతాల సందర్శకులకు మన చరిత్ర తెలిసే విధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అన్నారు. బౌద్ధ స్తూపం వద్ద ఓపెన్ ఎయిర్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని, అక్కడ వాకింగ్ పార్క్ ఏరియా అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. రాతి శిల్పాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు అధికంగా పర్యాటకులు వచ్చే విధంగా జాతీయ రహదారులలో, ముఖ్యమైన కూడలీల వద్ద సమాచార బోర్డులు, పర్యాటక ప్రాంతాలకు దారి చూపించే సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. మన చరిత్ర తెలిసే విధంగా చారిత్రాత్మక ప్రాంతాల వద్ద బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులు, వసతుల కల్పన చేయాలన్నారు.ప్రపంచంలోని ఏథెన్స్ లోని పార్థినన్, ఈజిప్టు కర్నాక్ టెంపుల్ వద్ద అక్కడి చరిత్ర తెలిసే విధంగా అద్భుతంగా ఏర్పాట్లు చేశారని, అదేవిధంగా మన జిల్లాలోని చారిత్రక ప్రాంతాలలో కూడా ప్రజలకు

